2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/ or Extraordinary items) from continuing operations	1,971.09	1,005.74	5,108.17	2,091.34	1,051.89	5,418.52
3.	Net Profit/ (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items) from continuing Operation	1,971.09	1,005.74	5,108.17	2,091.34	1,051.89	5,418.52
4.	Net Profit/ (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items) from continuing Operation	1,510.00	755.95	3,819.37	1,605.72	794.40	4,080.01
5.	Net Profit/ (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items) from discontinuing Operation	0.42	(21.25)	(130.39)	0.42	(21.25)	(130.39)
6.	Net Profit/ (Loss) for the period after tax from continuing & discontinuing Operation	1,510.42	734.70	3,688.98	1,606.14	773.15	3,949.62
7.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	1,510.42	734.70	3,704.49	1,604.88	773.15	3,984.25
8.	Equity Share Capital	2,457.95	2,323.38	2,448.60	2,457.95	2,323.38	2,448.60
9.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance sheet of previous year	-	-	24,093.10	-	-	24,398.32
10.	Earning per Share (of ₹ 10/-each)						
	(for continuing operations)						
	-Basic	6.16	3.25	16.35	6.54	3.42	17.54
	-Diluted	6.16	3.25	16.31	6.54	3.42	17.50
	(for discontinuing operations)						
	-Basic	0.00	(0.09)	(0.56)	0.00	(0.09)	(0.56)
	-Diluted	0.00	(0.09)	(0.55)	0.00	(0.09)	(0.55)
	(for continuing and discontinuing operations)						
	-Basic	6.16	3.16	15.79	6.54	3.33	16.98
	-Diluted	6.16	3.16	15.76	6.54	3.33	16.95

Notes:
1. The above results of the Company were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on 27.10.2026 and a Limited Review was carried by the Satutory Auditors of the Company.
2. The figures of Previous Period/Year figures have been re-grouped/re-arranged and /or recasted wherever found necessary.
3. The above is the extracts of the detailed format of unaudited quarterly financial results as filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations,2015. The full Quarterly/Year to date Financial Results are available on the Stock Exchanges website at www.bseindia.com, www.nseindia.com and on the company's website www.kanplas.com.

Place : Kanpur
Dated : 27.10.2026

For and on behalf of the Board of Directors
Sd/-
(Manoj Agarwal)
Chairman cum Managing Director

గ్రామీణ పేదలకు భూములు పంచాలి

ఆకలితో అలమటిస్తున్న ప్రజలకు ఆహారధాన్యాలు అందించాలి
లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం : ఏఐఎడబ్ల్యూయూ జాతీయ అధ్యక్షుడు ఎ. విజయరాఘవన్, ప్రధాన కార్యదర్శి బి. వెంకట్
తమిళనాడులోని ఎడప్పాడిలో భారీ ప్రదర్శన
'మార్చ్ టు గోడౌన్స్' కు పిలుపు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా గ్రామీణ పేదలకు భూములు పంచాలనీ, లేనిపక్షంలో భూ ఆక్రమణ పోరాటాలు చేపడతామని ఏఐఎడబ్ల్యూయూ జాతీయ అధ్యక్షుడు ఎ. విజయరాఘవన్, ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ హెచ్చరించారు. అదే విధంగా ఆకలితో అలమటిస్తున్న ప్రజలకు ఆహారధాన్యాలు అందించాలనీ, లేకపోతే ప్రభుత్వ గోదాములను ముట్టడిస్తామని అన్నారు. ఏఐఎడబ్ల్యూయూ తమిళనాడు రాష్ట్ర మహాసభ సందర్భంగా మంగళవారం తమిళనాడులోని సేలం జిల్లా ఎడప్పాడిలో వేలాది మంది వ్యవసాయ కార్మికులు ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏఐఎడబ్ల్యూయూ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిన్నదురై అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎ. విజయరాఘవన్, ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ మాట్లాడారు. గోదాముల్లో ధాన్యం నిల్వలు ఉన్నప్పటికీ పేదలకు తగినంత ఆహారం అందకపోవడం ప్రభుత్వ విధానాల వైఫల్యమేనని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా నిత్యావసర సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి కనీసం రూ.2 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించేందుకు నిధులు లేవనడం అన్యాయమని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ కార్మికులకు రోజు కూలి రూ.700 చెల్లించాలని, ఏడాదికి 200 రోజులు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. భూమి, ఉపాధి, గౌరవప్రదమైన వేతనం, కులవివక్ష నిర్మూలనతోనే సామాజిక న్యాయం సాధ్యమని స్పష్టం చేశారు.

రైతులు, వ్యవసాయ కార్మికులు, పారిశ్రామిక కార్మికులు సహా ఉత్పత్తి వర్గాలన్నీ ఐక్యంగా కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త ప్రచారోద్యమంతోపాటు 'మార్చ్ టు గోడౌన్స్' కార్యక్రమాన్ని ఉధృతం చేయనున్నట్టు ప్రకటించారు. ఢిల్లీలో విద్యార్థులు, యువజనులపై పోలీసుల నిర్బంధాన్ని ఖండించారు. సర్‌ను రద్దు చేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా, ఆ దేశ ప్రజలకు సభ అభినందనలు తెలిపింది. కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వి. శివదాసన్, ఏఐకేఎస్ నాయకులు షణ్ముగం, రవీంద్రన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లాజర్, అమృతలింగం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ రిపోర్ట్ ను విడుదల చేయాలి

సీఎస్ కు టీఎన్జీవోస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్సీ రిపోర్ట్ నువిడుదల చేయాలని టీఎన్జీవోస్ సీఎస్ సంజయ్ జాజును కోరింది. ఈ మేరకు మంగళవారం టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ ముజీబ్ల నేతృత్వంలో నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు. జనాభాతో సంబంధం లేకుండా నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలకు 13 శాతం హెచ్ఆర్ఏను అమలు చేయాలని వారు కోరారు. మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవుల మంజూరు విషయంలో ఇద్దరు పిల్లల పరిమితిని తొలగించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగా ఉత్తర్వులు జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
సిఐఎన్: ఎల్65110టిఎన్2014పిఎల్‌సి097792 రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్,చెట్పెట్, చెన్నై-600031. టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **తేది: 17.09.2025** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు: **1. మెసర్స్ ఆర్ఎల్‌డి రైడర్ లాబ్రికెంట్స్, 2. కె. మహేశ్ సింఘ్, 3. కాలు వినోద్ సింఘ్** లను సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా **10.08.2026** నాటికి నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు: **రూ.2,86,37,474.45 పై.లు (రూపాయలు రెండు కోట్ల ఎనభై ఆరు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల డెబ్బై నాలుగు మరియు నలభై ఐదు పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్టు (ఎన్ఫోర్స్మెంటు) రూల్సు, 2002 యొక్క రూలు 8తో చదువబడే చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **22 అక్టోబర్ 2026 న స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)**నకు **రూ.2,86,37,474.45 పై.లు (రూపాయలు రెండు కోట్ల ఎనభై ఆరు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల డెబ్బై నాలుగు మరియు నలభై ఐదు పైసలు మాత్రమే)** ల మొత్తాలును, దానిపై వడ్డీతోసహా చెల్లింపులుచేయుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

ఈశ్వరిపురి కాలనీ, కాప్రా, జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధి & మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500094 వద్దగల 1430చ.అ.ల నిర్మిత ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ ఏరియా 1430చ.అ.లు, మొదటి అంతస్తు నిర్మింత ఏరియా 1430చ.అ.లు, రెండవ అంతస్తు నిర్మింత ఏరియా 1430చ.అ.లు మరియు మూడవ అంతస్తు నిర్మింత ఏరియా 1430చ.అ.లు కలిగియున్న 225చ.గ.లు లేదా 188.1చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో సర్వే నం.591, 595 & 596 లో ప్లాట్ నం.79-ఎ, ఉత్తర భాగం పై నిర్మించిన పిటిన్ నం.1010135382 ఆధారంగా, నం.1-4-200/79-ఎ/ఎన్‌పి గల ఇంటి యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.79-బి, పడమర: ప్లాట్ నం.78-సి, ఉత్తరం: 30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.79-ఎ, దక్షిణ భాగం.

తేది: 22.10.2026
ప్రదేశం: తెలంగాణ.
రుణ ఖాతా నం. 10209545310 & 10209545309.
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)

ఉద్యోగ నియామక ఉత్తర్వులు అమలు చేయాల్సిందే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డీఎస్సీ-2002 కింద హిందీ పండిట్ గ్రేడ్-2 నియామకాల విషయంలో గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. వచ్చే నెల నాలుగోతేదీలోగా ఉత్తర్వులను అమలు చేయాలనీ, లేనిపక్షంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ కేసులో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితారాణా మంగళవారం హైకోర్టుకు హాజరయ్యారు. నియామకాలకు విద్యాశాఖతోపాటు ఆర్థిక శాఖ కూడా ఆమోదం తెలిపిందనీ, ఉన్నతస్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ప్రభుత్వ న్యాయవాది వివరించారు. ప్రభుత్వం మరోసారి గడువు కోరడం, గత ఉత్తర్వుల అమలులో జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తదుపరి విచారణకు సీఎస్‌తో పాటు యోగితారాణా కూడా హాజరుకావాలని ఆదేశించింది. విచారణను నవంబరు నాలుగో తేదీకి వాయిదా వేసింది.

కేటీఆర్ పాస్‌పోర్టు జప్తుపై యథాతథస్థితి

నవతెలంగాణ-హైదరాబాద్

ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు వ్యవహారంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పాస్‌పోర్టు జప్తునకు సంబంధించి జారీ చేసిన ప్రొసీడింగ్స్, షోకాజ్ నోటీసుపై నవంబరు 6 వరకు యథాతథస్థితి కొనసాగించాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ, ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి, ఏసీబీ అధికారులకు నోటీసులు జారీ చేసింది. చార్జిషీట్ దాఖలు చేసిన తర్వాత కోర్టు అనుమతి లేకుండా పాస్‌పోర్టు కార్యాలయానికి పాస్పోర్ట్ జప్తు కోసం లేఖ రాయడాన్ని సవాల్ చేస్తూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తదుపరి విచారణ నవంబరు 6కు వాయిదా పడింది.

బెదిరింపులకు భయపడం

వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి
లేదంటే ఇంటర్ బోర్డు ముందు బైటాయిస్తాం : టీపీజేఎంఏ హెచ్చరిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న యాజమాన్యాలను బెదిరిస్తే ఊరుకునేది లేదనీ, భయపడే ప్రసక్తే లేదని తెలంగాణ ప్రయివేటు జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం (టీపీజేఎంఏ) స్పష్టం చేసింది. మంగళవారం హైదరాబాద్ లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, మైనారిటీ ప్రయివేటు యాజమాన్యాల విభాగం నాయకులు ఉమన్ అక్రవలీతో కలిసి మాట్లాడారు. గతంలో ఇంటర్ బోర్డులో పని చేసిన పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు ప్రశాంత్ కుమార్, నవీన్ మిట్టల్, సతీష్ చంద్ర తదితరులు పరస్పర గౌరవంతో వ్యవహరించారని తెలిపారు. అదే గౌరవంతో పిలిచి సమస్యలను వివరిస్తే విద్యావ్యవస్థ ప్రయోజనాల కోసం ఎలాంటి సహకారం అందించడానికైనా సిద్ధమన్నారు.

సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించకుంటే విద్యార్థుల కలిసి ఇంటర్ బోర్డు కార్యాలయం ముందు బైటాయిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల అనుబంధ గుర్తింపు (అఫిలియేషన్) సమస్యలను వెంటనే పరిష్కరించాలని గౌరీ సతీష్ డిమాండ్ చేశారు. రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు విధించిన జరిమానాలు యాజమాన్యాలను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేవిగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జరిమానాలను ఏ నిబంధన ప్రకారం, ఏ విధానాన్ని అనుసరించి విధించారో బోర్డు కార్యదర్శి వివరణ ఇవ్వాలని కోరారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీ పరిసరాల్లో అనుమతులు లేని భవనాల్లో అనేక కళాశాలలు నిర్వహిస్తున్నప్పటికీ, నిబంధనలు పాటించకపోయినా వాటిపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. వాటిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కొందరు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారుల సూచన మేరకే తాము ఫైర్ ఎన్‌ఓసీల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లామని చెప్పారు. గత విద్యా సంవత్సరం కూడా ఈ ఏజెన్సీల ద్వారానే సర్టిఫికెట్లను పొందామని తెలిపారు. ఇదే విషయాన్ని తాము హైడ్రా కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని, ఫేక్ ఎన్ ఓసీల విషయంలో తాము బాధితులు మాత్రమేనని బాధ్యులం కాదన్నారు. ప్రభుత్వానికి, ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలకు మధ్య దూరం పెంచేలా ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహల్లి, హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ రుణగ్రహీతలు ఎవరైతే ఐసిఐసిఐ బ్యాంక్ నుండి వారిచేత పొందిన రుణ సదుపాయాలకుగాను అసలును మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టి చెందియున్నారు. వారి రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చేత వారి గతంలో తెలిసిన చిరునామాలకు నోటీసు జారీచేయబడినది, అయితే, వారికి అవి బట్వాడా కాకుండానే వెనుదిరిగినవి మరియు అందుకుగాను, వారికి ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేయబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు & చిరునామా / (రుణ ఖాతా నంబరు)	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ వివరణ	పంపిన నోటీసు తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేదీ
1.	తలాడ వెంకట్ రామణ్ / అవనపు సాయి కీర్తన / ఫ్లాట్ 301, డోర్ నం.1-59/1/22/37, 3వ అంతస్తు, లేన్-9, న్యూ కాలనీ, మియాపూర్, గవర్నమెంట్ స్కూల్ దగ్గర, హైదరాబాద్-500049 / LBHYD00005341969/ LBHYD00005341970	షెడ్యూలు-ఎ: విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, గోపాలపట్నం ఎస్.ఆర్.ఓ. బుచ్చిరాజుపాలెం గ్రామం సర్వే నం.66/1 భాగం ద్వారా కవరైన, 741.33చ.గ.లు లేదా 619.572చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ సైటు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.3, పడమర: ఇతరుల ప్లాటు, ఉత్తరం: ప్లాట్ నం.16. కొలతలు: తూర్పు: 91అ.లు లేదా 27.73మీ.లు, దక్షిణం: 78అ.లు లేదా 23.77మీ.లు, పడమర: 80అ.లు లేదా 24.38మీ.లు, ఉత్తరం: 78అ.లు లేదా 23.77మీ.లు, షెడ్యూలు-బి: సదరు ఆస్తిలో "మహానందాత టవర్స్" యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో 80చఅ.ల కార్ పార్కింగ్, 965చ.అ.లు (ఉమ్మడి ఏరియాలు & బాల్కనీలతోసహా) ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.304 తోపాటు 35.50చ.గ.లు లేదా 29.68చ.మీ.ల విడదీయలేని వాటా. రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.304 యొక్క సరిహద్దులు: తూర్పు: ఈ ఫ్లాటు మరియు ఫ్లాటు నం.303 మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: 6'6" ఉమ్మడి కారిడార్ & మెట్లు, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఒపెన్ టు స్కై.	September 17, 2026 Rs. 32,45,132.43/-	30/08/ 2026

నోటీసుకు ప్రత్యామ్నంగా చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.
తేది: అక్టోబర్ 28, 2026
ప్రదేశం: హైదరాబాద్.
సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

అర్నబ్ తుఫాన్...పారాహుషార్

రైళ్ల వేళల్లో మార్పులు, దారి మళ్లింపునకు అవకాశం
ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి
అప్రమత్తంగా ఉండాలని సూచన

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో పలు ప్రాంతాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పరిస్థితిని ఎదుర్కొనేందుకు దక్షిణ మధ్య రైల్వే యంత్రాంగం సన్నద్ధమైంది. అర్నబ్' తుఫాను తీవ్రత పెరుగుతున్న కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా సహా పలు ప్రాంతాలపై దీని ప్రభావం ఉండనుంది. ఈ తరుణంలో ప్రయాణికుల భద్రత, రైళ్ల నిర్వహణలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.
అర్నబ్ తుఫాను బుధవారం ఉదయం అతి తీవ్రమైన తుఫానుగా బాపట్ల, విశాఖపట్నం (యానాం సమీపంలో) మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉంది. భారత వాతావరణ శాఖ బుధవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ రెండు రోజుల్లో వరంగల్, హనుమకొండ, సూర్యాపేట , నల్లగొండ కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ తరుణంలో ఈ మార్గాల్లో ప్రయాణించే అనేక రైళ్లను రద్దు చేయడం లేదా దారి మళ్లించడం జరిగే అవకాశం ఉంది. దీని ప్రకారం, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్ , ఇతర సంబంధిత అధికారులతో భద్రతా చర్యలు ముందస్తు సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలు, వంతెనలను, ఆయా ప్రదేశాలలో చేపడుతున్న గస్తీ ఏర్పాట్లు, పెట్రోల్‌మెన్, వాచ్‌మెన్‌ల నియామకాన్ని చెరువు నీటి మట్టాల స్థితిని కూడా సమీక్షించారు. ఆయన కాజీపేట, డోర్నకల్ వద్ద బండరాళ్లు, ఇసుక సంచులు , కంకర రేకలతో పాటు ప్రమాద సహాయక రైళ్లతోపాటు సహాయక వైద్య పరికరాల సంసిద్ధత, వాటి మోహరింపును కూడా సమీక్షించారు. ప్రయాణికులు, సిబ్బంది, రైల్వే ఆస్తుల భద్రతను నిర్ధారించడానికి, అన్ని విభాగాల అధిపతులు, ముఖ్యంగా- ఆపరేటింగ్, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్, కమర్షియల్, మెడికల్ విభాగాల అధిపతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జనరల్ మేనేజర్ ఆదేశించారు. డివిజనల్, ప్రధాన కార్యాలయ స్థాయిలలోని అధికారులు, సీనియర్ సూపర్‌వైజర్ల రైలు కార్యకలాపాలను, వంతెనల పరిస్థితిని, ప్రమాదకర ప్రదేశాలలో నీటి మట్టాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

ప్రయాణిలకు సూచనలు

- రైలు ప్రయాణికులు భారీ వర్షాలు, తుఫాణి పరిస్థితులు వంటి ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తమ రైలు ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలి.
- రైళ్ల రద్దు, దారి మళ్లింపు, పునఃప్రణాళిక మొదలైన రైలు సేవల విధానంలో మార్పులకు సంబందించిన సమాచారాన్ని రిజర్వ్డ్ టిక్కెట్లను బుక్ చేసుకునే సమయంలో ఇచ్చిన ప్రయాణికుల మొబైల్ నంబర్లకు ఎస్. ఎమ్. ఎస్ ద్వారా సమాచారం తెలియజేస్తారు.
- రైలు ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు, ఐ.ఆర్.సి.టి.సి, రైల్ వన్, ఎన్.టి.ఈ.ఎస్ మొదలైన అధికారిక రైల్వే అప్లికేషన్లు, వెబ్‌సైట్‌ల నుంచి రైళ్ల ప్రస్తుత స్థితిని సరిచూసుకోవచ్చు లేదా సరైన సమాచారం కోసం 139 విచారణ నంబర్‌కు డయల్ చేయవచ్చు.
- రైలు సర్వీసుల సరళిలో మార్పును ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కూడా క్రమం తప్పకుండా తెలియజేయడం జరుగుతుంది.
- రైళ్ల రద్దు, పాక్షిక రద్దు, దారి మళ్లింపు, పునఃప్రణాళికకు సంబంధించిన సమాచారాన్ని ప్రయాణికులు -X ఖాతా, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతోపాటు దక్షిణ మధ్య రైల్వే అధికారిక వెబ్‌సైట్లో కూడా పొందొచ్చు.
- ఈ కాలంలో రైళ్లకు సంబంధించిన ఏవైనా సందేహాల కొరకు, ప్రయాణికులు దయచేసి సమీపంలోని రైల్వే స్టేషన్‌లోని అధికారులను సంప్రదించగలరు.

MedPlus MEDPLUS HEALTH SERVICES LIMITED
Regd. Off. H. No: 11-6-56, Survey No: 257 & 258/1, Opp: IDPL Railway Siding Road, Moosapet, Kukatpally, Hyderabad – 500037, Telangana, India I CIN No: L85110TG2006PLC051845
Website: www.medplusindia.com I Email: cs@medplusindia.com I Phone No. +91-040-6724-6724

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్") లోని రెగ్యులేషన్ 33 కి అనుగుణంగా, మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల మంగళవారం, 27 అక్టోబర్, 2026న జరిగిన సమావేశంలో 30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను ("స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్") ("ఫలితాలు") ఆమోదించింది.
మెస్సర్స్ బిఎస్ఆర్ అండ్ కంపెనీ, కంపెనీయొక్క చట్టబద్ధమైన ఆడిటర్ల ద్వారా పరిమిత సమీక్ష నివేదికలతో (స్టాండ్‌అలోన్‌మరియు కన్సాలిడేటెడ్) పాటు ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.medplusindia.com లో మరియు స్టాక్ ఎక్స్చేంజ్‌లు అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్స్ www.bseindia.com మరియు www.nseindia.comలో వరుసగా అందుబాటులో ఉన్నాయి.
సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 47 కి అనుగుణంగా, దిగువ క్విక్ రెస్పాన్స్(క్యూఆర్) కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా దీనిని యాక్సెస్ చేయవచ్చని మేము ఇందుమూలంగా తెలియజేస్తున్నాము:

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
MedPlus Health Services Limited
సం/-
జి. మధుకర్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఓ
(DIN: 00098097)
ప్రదేశం: హైదరాబాద్
తేది: 27 అక్టోబర్, 2026

GOWRA LEASING & FINANCE LIMITED
GOWRAGROUP
Regd. Office : No.501, 5th Floor, Gowra Grand, #1-8-384 & 385, S.P.Road, Begumpet, Secunderabad - 500003.
CIN : L65910TG1993PLC015349
30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం
(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 30.09.2026 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సం॥ నుండి తేదీ అంకెలు 30.09.2026 (ఆడిట్‌చేయనివి)	గత సం॥లో ముగిసిన త్రైమాసికానికి 30.09.2025 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	476.39	935.53	287.92
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	381.01	765.46	159.54
3	పన్నుకు ముందు కాలవ్యవధికు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	381.01	765.46	159.54
4	పన్ను తరువాత కాలవ్యవధికు నికర లాభం/ (నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	285.12	573.45	119.38
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్రమైన ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	285.12	573.45	119.38
6	ఈక్విటీ వాటా మూలధనం	774.79	774.79	545.45
7	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూషన్ రిజర్వు మినహాయించి)	5964.79 (as on 31.03.2026)	5964.79 (as on 31.03.2026)	2796.56 (as on 31.03.2025)
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పన) (వార్షికం కానిది) బేసిక్ :	3.68	7.40	2.19
	డైల్యూటెడ్ :	3.68	7.40	2.19

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్‌డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజితో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజీల వెబ్‌సైట్లు: (https://www.gowraleasing.com/financial-results.php)పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
for GOWRA LEASING & FINANCE LTD.,
సం/- (గౌర శ్రీనివాస్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00286986
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 26-10-2026

రైతులు సంఘటితమైతేనే పంటలకు మంచి ధరలు

రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి కృషి : వ్యవసాయ శాఖ కార్యదర్శి కె.సురేంద్రమోహన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతులు సంఘటితమై ఎఫ్‌పీఓలుగా ఏర్పడినా, పీఏసీఎస్‌లో చేరినా వారు పండించిన పంటలకు మంచి ధర లభిస్తుందనీ, మార్కెట్ సౌకర్యాలు పెరుగుతాయని వ్యవసాయ శాఖ కార్యదర్శ కె.సురేంద్రమోహన్ తెలిపారు. రాష్ట్రంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. మంగళవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు సంఘాలుగా ఏర్పడి, ప్రభుత్వ పథకాలను, మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి.గోపి మాట్లాడుతూ.. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి, చిన్న, సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ పనిచేస్తోందన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపికలో క్షేత్రస్థాయి అధికారులు ఈ సంఘాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని ఆయన సూచించారు.వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా పీఎఫ్ఓ, ఎస్‌హెచ్‌జీ, పీఏసీఎస్‌ల ద్వారా కస్టమ్ హైరింగ్ సెంటర్లను(సీహెచ్‌సీ)లను ఏర్పాటు చేస్తున్నామనీ, యంత్రాలను అద్దెకు ఇవ్వడం వల్ల ఆ సంఘాలకు ఆదాయం వస్తుందని తెలిపారు. 37 రకాల యంత్రాలు ఆ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. దీనివల్ల కూలీల కొరత తగ్గి, ఖర్చు, సమయం ఆదా అవుతాయన్నారు. 'ఖేత్ బచావో అభియాన్' అమలు తీరు, నేల సంరక్షణ లక్ష్యాలను కూడా విపులంగా చర్చించారు. రబీ సీజన్‌లో నవంబర్ మొదటి పక్షం వరకు పప్పుధాన్యాలు, నూనెగింజలు విత్తుకోవచ్చనీ, నవంబర్ 16 తర్వాత పెసర, మినుము, జొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ మాత్రమే అనుకూలమని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. కుసుమ, శనగ, పెసర, మినుము తక్కువ నీటితో పండుతాయని, జొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగకు తగినంత నీరు అవసరమని తెలిపారు. జహీరాబాద్ డివిజన్‌లోని కోహీర్ మండలంలో గెర్కిన్స్ అనే రకం కీరదోసను పండించి విదేశాలకు ఎగుమతి చేస్తున్న తీరును, స్వల్ప కాలంలో ఈ పంటను ఎలా సాగు చేయాలో, పంట తర్వాత విలువ జోడించిన ఉత్పత్తులుగా మార్చి ఇతర దేశాలకు ఎలా పంపుతున్నారో కంపెనీ ప్రతినిధులు వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మునగ ఆకులను సేకరించి, పొడిగా తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్న కంపెనీ ప్రతినిధులు తమ అనుభవాలను రైతులతో పంచుకున్నారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
CIN: L70109TG1995PLC019116
రిజిస్టర్డు ఆఫీస్: ఫ్లాట్ నెం.లు 306& 307, 1-8-271 నుండి 273, అశోక భూపాల్ చాంబర్స్, ఎస్.పి.రోడ్, హైదరాబాద్-500 003 (తెలంగాణ)
కార్పొరేట్ ఆఫీస్: టిసిఐ హౌస్, 69 ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురుగ్రామ్-122001, హర్యానా. । **టెలి :** +91 124 2381603-06
E-mail : secretarial@tcil.com,Website: www.tcil.com
TCI LEADERS IN LOGISTICS

(రూ.మిలియన్లలో, వేరే విధంగా పేర్కొనకపోతే)

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన కాలవ్యవధి		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన కాలవ్యవధి		ముగిసిన సంవత్సరం
	30-09-26	30-06-26	30-09-25	30-09-26	30-09-25	31-03-26	30-09-26	30-06-26	30-09-25	30-09-26	30-09-25	31-03-26
	(ఆడిట్‌చేయనివి)					(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేయనివి)					(ఆడిట్‌చేసినవి)
కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికర)	11,964	11,116	10,652	23,080	20,990	43,526	13,979	12,548	12,174	26,527	23,680	49,650
కాలవ్యవధిలో నికర లాభంపన్ను, మినహాయింపుగల ఐంటలకు ముందు	1,032	1,291	988	2,323	2,326	4,796	1,082	984	1,028	2,066	2,009	4,152
కూడిక: జెవి అండ్‌అసోసియేట్స్‌లో నికర లాభం/(నష్టం)లో షేర్	-	-	-	-	-	-	217	184	232	401	429	847
కాలవ్యవధి కొరకు నికర లాభం పన్నుకు ముందు మినహాయింపుగల ఐటంల తరువాత	1,032	1,291	988	2,323	2,326	4,796	1,299	1,168	1,260	2,467	2,438	4,999
కాలవ్యవధి కొరకు నికర లాభంపన్ను తరువాత	917	1,198	878	2,115	2,120	4,440	1,169	1,066	1,135	2,235	2,207	4,599
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	884	1,236	923	2,120	2,168	4,561	1,134	1,104	1,179	2,238	2,254	4,716
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/-)	154	154	153	154	153	153	154	154	153	154	153	153
బ్యాలెన్స్ షీట్ ప్రకారం ఇతర ఈక్విటీ	-	-	-	25,793	21,940	23,655	-	-	-	27,744	23,742	25,506
వాటా ఒక్కింటికి రాబడి -ఈపిఎస్ (వార్షికం కానిది)-రూ.లలో												
వాటా ఒక్కింటికి రాబడి	11.94	15.60	11.45	27.54	27.65	57.89	15.08	13.77	14.69	28.85	28.58	59.49
డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి	11.92	15.58	11.43	27.50	27.59	57.78	15.06	13.75	14.65	28.80	28.51	59.38
సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా						212						212

గమనికలు:
1) 30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమీటిచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 27 అక్టోబర్, 2026న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద ఈ ఆర్థిక ఫలితాలపై 'పరిమిత సమీక్ష'ను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజీతో దాఖలుచేసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాలకు సంబంధించిన పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజీల వెబ్‌సైట్లు: (www.bseindia.com మరియు www.nseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.tcil.com) పై అందుబాటులో ఉంటాయి. క్రింద ఇవ్వబడిన క్విక్ రెస్పాన్స్ (క్యూఆర్) కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా దీనిని యాక్సెస్ చేయవచ్చు:

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తరపున
ప్రదేశం: గురుగ్రామ్
తేది: 27 అక్టోబర్, 2026
వినీత్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్